ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 29 డిసెంబరు, 2025 | పేజీలు : 08

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి

ప్రజాపక్షం/ఆత్మకూరు : విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలని డిస్నీల్యాండ్ హై స్కూల్ 25వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచించారు. శనివారం దామెర మండలం ఓగులాపూర్ గ్రామ పరిధిలోని డిస్నీల్యాండ్ హై స్కూల్ 25వ వార్షికోత్సవ (సిల్వర్ జూబ్లీ) వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిస్నీల్యాండ్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు పాఠశాల దశలోనే



ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు పట్టుదలతో శ్రమించాలని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని, విద్యతో పాటు విలువలు అవసరమని పేర్కొంటూ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

# సమాజ మార్పులో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### విద్యా ప్రమణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి: మంత్రి సీతక్క

ప్రజాపక్షం/జనగామ: సమాజ మార్పులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర విదాళ్య సదస్సు, రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలు ఆదివారం జనగామలో ప్రారంభం అయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలను చావ రవి ప్రారంభించారు. జనగామలోని నెహ్రూ పార్కు నుండి మాంగళ్య పంక్షన్‌హాల్ వరకు ర్యాలీ నిర్వయించారు. ఈ సందర్భంగా జరిగిన విద్యా సదస్సు మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఉపాధ్యాయులు ఎంత కీలకం అందుకే తల్లితండ్రుల తరువాత గురువే దైవం అనే పేరు వచ్చిందన్నారు. విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకే ప్రమోషన్లు ఇవ్వడం, డిఎస్సీ నిర్వయించి ఉపాధ్యాయులను నియమించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలోనే 50వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, విద్యాశాఖను తానే స్వయంగా చూస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పెంపు, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం, ఉపాధ్యాయులకు ట్రైనింగ్‌లు నిర్వయించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు సైతం సహకారంగా ఉండాలన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉపాధ్యాయులకు సముచితమైన న్యాయం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. గతంలోనూ ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలను బాగు చేసే బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయుల పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్, టిజిజాక్ జనరల్ కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, కార్యదర్శి మదూరి వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొని మాట్లాడారు.




**భారీ ర్యాలీ**

టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర సదస్సు సందర్భంగాఈ ఆదివారం పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నెహ్రూ పార్కు నుండి మాంగళ్య పంక్షన్‌హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వయించారు. ర్యాలీలో మహిళ ఉపాధ్యాయులతో పాటు పురుష ఉపాధ్యాయులు భారీగా పాల్గొని డాన్స్‌లు వేశారు.

## కాంగ్రెస్ దేశం కోసం పుట్టిన పార్టీ



ప్రజాపక్షం/భూపాలపల్లి : దేశంలో 141 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, దేశం కోసం దేశ స్వతంత్రం కోసం ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ కొనియాడారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని స్థానిక ఐఎన్‌టియుసి కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా బట్టు కరుణాకర్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ దేశం కోసం పుట్టిన పార్టీ అని, కాంగ్రెస్ పార్టీకి 141ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉందని గుర్తు చేశారు. స్వాతంత్రం కోసం పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ అంతకుముందే దేశం కోసం ఎంతో శ్రమించిందన్నారు. శాంతియుత పోరాటంతోనే ఏదైనా సాధించవచ్చునని ప్రపంచానికి గొప్ప మెసేజ్ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు రాబోయే రోజుల్లో కేంద్రం లో పార్టీని అధికారంలోకి తెచ్చి ప్రజలకు అండదండలుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర కొమురయ్య, మహేష్ రెడ్డి, చల్లూరి సమ్మయ్య,పిప్పాల రాజేందర్, దాట్ల శీను,భువన సుందర్, సాంబమూర్తి, రజినీకాంత్, చల్లా రేణుక, ముంజల రవి, కదారి మాలతి, పద్మ, కురుమిళ్ళ శీను, భౌతి విజయ్, అంబాల శీను, నారాయణ, గురుజాల రవి, పోతర్ల ప్రేమ్ కుమార్, మాట్టేవాడ సురేష్, కిషోర్ రెడ్డి, సమ్మయ్య, రత్నాక, మహిళా కాంగ్రెస్, జిల్లా వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్రోద్యమంలో కాంగ్రెస్ పాత్ర కీలకం

### ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

ప్రజాపక్షం/మహబూబాబాద్: దేశ స్వాతంత్రోద్యమంలో కాంగ్రెస్ పాత్ర కీలకమని, కాంగ్రెస్ ఆవిర్భావంతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, స్వాతంత్ర్యం వచ్చాక పాలించిన కాంగ్రెస్ పార్టీతో గాంధీ, నెహ్రూ కుటుంబాలు దేశానికి ఎంతో సేవలు చేశారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నర్సంపేట బైపాస్‌లో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ వలస వాద ప్రభుత్వాలకు వ్యతిరేకంగా భారత జాతీయ కాంగ్రెస్ 1885 డిసెంబర్ 28వ తారీఖున ఏవో హ్యూమ్ నాయకత్వంలో పార్టీ ఆవిర్భావం జరిగిందని, తరువాత 1920 నుండి మాత్మ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారత స్వతంత్ర ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచి పోరాడింది, భారతదేశానికి స్వతంత్రాన్ని సముపార్జించడమే కాకుండా బ్రిటిష్ సామ్రాజ్యంలో వలసవాద వ్యతిరేక ఉద్యమాలకు ఊపిరి పోసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆరోగ్య యూనివర్శిటీల స్థాపన ,ఇనుము ఉక్కు కర్మాగారాలు,జాతీయ బీమా సంస్థల స్థాపన ,ఆదివాసి గిరిజనులకు రిజర్వేషన్, ఎస్సీ ఎస్టీలు ఆత్మగౌరవంతో బతకాలని భూముల పంపిణీ కార్యక్రమం, బ్యాంకుల జాతీయకరణ,అంతేకాకుండా రాజీవ్ గాంధీ హయాంలో కంప్యూటర్ టెక్నాలజీని అందిపుచ్చుకోవడంతో నేడు సాఫ్ట్‌వేర్ రంగం భారతదేశాన్ని ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలబెట్టుకోగలిగామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య , మహబూబాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ లోయ,కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాటా భాస్కర్,అర్బన్ ఓబీసీ సెల్ అధ్యక్షులు లింగాల వీరభద్రం గౌడ్, మాజీ వాడు కౌన్సిలర్లు పోతరాజు రాజు, లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సర్పంచ్‌ను సన్మానించిన ముదిరాజ్ ఎంప్లాయిస్ నాయకులు

ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని గట్టికల్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన చెవ్వూ హేమలత కాశి నాథంను ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెష నల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ గౌడ్ వరంగల్‌లో శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెపా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాపక్షం/ఎల్కతుర్తి: ఎల్కతుర్తి మండలం ఇంది రానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ తండ్రి అంబాల మొగిలి, జిలుగుల గ్రామ బిఆర్ ఎస్ అధ్యక్షుడు రావుల ప్రదీప్, రాజు, ప్రవీణ్ తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణిం చగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లా డుతూ వారి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని, వారికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సీనియర్ నాయకులు తంగేడ మహేందర్, తంగెడ నగేష్, యేల్లూరి స్వామి, గొల్లె మహేందర్, కడారి రాజు, శ్రీనివాస్ రెడ్డి, మునిగడప శేషగిరి, వేముల శ్రీని వాస్, వేముల సమ్మయ్య, రాజేశ్వరరావు, మాధవ రావు, బొంకూరి రజిత, సందెల నరేష్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రమేష్ కుమార్‌కు ఘన సన్మానం

ప్రజాపక్షం/హసన్‌పర్తి: హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలంలో గత 33 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో హెల్పర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి, క్రమశిక్షణతో, అంకితభావంతో సేవ లందిస్తూ లైన్ ఇన్స్పెక్టర్ స్థాయి వరకు ఎదిగి, విని యోగదారుల మన్ననలు పొందిన రైతు రమేష్ కుమార్ ఇటీవల పదవీ విరమణ చేశారు.ఆదివా రంమండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగ సంఘాలు ఇతర పరపతి సంఘాల ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు తంగళ్ళపల్లి కుమార స్వామి, లక్ష్మణ్, వెంకటేశములు మాట్లాడుతూ రైతు రమేష్ కుమార్ కేవలం ఉద్యోగ బాధ్యతలకే పరిమితం కాకుండా, గొప్ప సామాజిక స్పృహతో డి బి ప్ రాష్ట్ర అధ్యక్షులుగా, ఇతర సేవ సంఘాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడని ప్రశంసించారు.సాధారణంగా ఉద్యోగులు తమ విధి నిర్వహణకే పరిమితమవు తారు. అయితే రమేష్ కుమార్ మాత్రం ఉద్యోగ ధర్మంతో పాటు సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, ఆయా గ్రామాల ప్రజల విశ్వాసం, ఆద రణ పొందిన అరుదైన వ్యక్తి అని పేర్కొ న్నారు.ఉద్యోగానికి విరమణ ఉన్నా, ప్రజాసేవకు విరమణ ఉండదని, భవిష్యత్తులోనూ తన అనుభ వాన్ని సమాజ హితానికి వినియోగించుకుంటూ, సంఘ సేవలో ముందుండాలని ఆయనను కోరారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లా డుతూ తనకు ఇంతటి గౌరవప్రదమైన సన్మానం చేసిన ఉద్యోగ సంఘ నాయకులకు, సంఘ సభ్యు లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సదానందం, ఓదెలు, ఐలయ్య, బ్రహ్మం, రాజిరెడ్డి, వెంకటేశం, లక్ష్మణ్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ నగరంలోని కొత్తవాడలో పరికిపండ్ల నరహరి(ఐఏఎస్) స్థాపించిన ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరం విజ యవంతంగా వరంగల్ కొత్తవాడలో ఉన్న పద్మశాలి వెల్ఫేర్ ట్రస్టు ప్రాంగణంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో భగవాన్ మహావీర్ ట్రస్టు హైదరాబాద్ వారి సహకారంతో డిసెంబర్ 27, 28 తేదీల్లో నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ రెండు రోజుల శిబిరం ద్వారా మొత్తం 200 మందికి పైగా దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ కాళ్లు, పాతవారికి రిపేర్ చేసి, వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. కొలతలు తీసుకోవడం నుండి, నిపు ణులచే కృత్రిమ కాళ్లు అమర్చడం వరకు అన్ని ప్రక్రియ లను సక్రమంగా నిర్వహించి లబ్ధిదారులకు అదే రోజున సహాయక పరికరాలు అందించడం ఈ శిబిరం ప్రత్యేకంగా నిలిచింది. ఈ శిబిరానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో దివ్యాంగులు హాజర య్యారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా రిజిస్ట్రేషన్, కొలతలు, పంపిణీ, వంటి అన్ని ఏర్పాట్లను క్రమబద్ధంగా నిర్వ హించారు. ఈ సేవా కార్యక్రమాన్ని నరహరి ఐఏఎస్, రాష్ట్ర దేవాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ 27న ప్రారంభించగా, వరంగల్ మేయర్ గుండు సుధా రాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శిబిరాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఫౌండేషన్ సిఈఓ రమేష్ బాబు, అడి షనల్ సిఈఓ రాజేంద్ర కుమార్, డిప్యూటీ సిఈఓ నాగా ర్జున, పరికిపండ్ల సుమంత్, వినయ్, వేణు, సుభాష్, సంపత్, సాగర్, కె నిఖిల్, రాజేష్, పాల్గొన్నారు.

## 100 రోజులకు బదులు 125 రోజులు ఖచ్చితంగా పని



ప్రజాపక్షం/నర్సంపేట : 100 రోజుల ఉపాధి హామీ పనులను 125 రోజులకు పెంచిన ఘనుడు నరేంద్ర మోదీ అని జిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. జాతీయ కిసాన్ మోర్చ పిలుపు మేరకు 129వ మన్ కీ బాత్ కార్యక్ర మాన్ని బీజేపీ వరంగల్ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు బైరి నాగరాజు ఆధ్వర్యంలో నర్సంపేటలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వికసిత భారత్ జీ రామ్ జీ యోజన గ్రామీణ ఉపాధిలో మనరేగా కంటే ప్రయోజ నాత్మకమైన విప్లవాత్మక అడుగు అన్నారు. 100 రోజు లకు బదులు 125 రోజులు ఖచ్చితంగా పని కల్పించే హామీ నిర్ణీత సమయంలో పని లేని పక్షాన నిరుద్యోగ భృతి కల్పించనున్న మోదీ సర్కార్ వేతనాలు ఆలస్య మైతే అదనపు పరిహారం చెల్లించే బాధ్యత బిజెపి ప్రభు త్వానిదని, 1,51,282 కోట్ల రూపాయలు కేటాయించి కార్మిక సోదరులకు ఉపాధి కల్పిస్తున్నరని, గాంధీ కల గన్న గ్రామ స్వరాజ్యం ,గత 15 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకానికి కేవలం లక్ష కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని, మోదీ నాయకత్వంలో గత 10 ఏళ్ల లోనే 8 లక్షల కోట్ల రూపాయలను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేసిందన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు కంభంపాటి పుల్లారావు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహారాములు , పట్టణ మాజీ కౌన్సిలర్లు జుర్రు రాజు , బోడ గోల్య, సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి , గంగిడి మహేందర్ రెడ్డి , జల్లి మధు , గూడూరు సందీప్ , తనుగుల అంబే ద్కర్ , తడుక వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజస్వామిని దర్శించుకున్న ఆర్‌డిఓలు



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: గోవింద రాజస్వామి దేవాలయాన్ని వరంగల్ ఆర్‌డిఓ సుమ, నర్సంపేట ఆర్ డిఓ ఉమ రాణిరెడ్డిలు ఆదివారం దర్శించుకున్నారు. 27వ డివిజన్ కార్పొరేటర్, సేవాదళ్ గౌరవ అధ్యక్షులు చింతాకుల అనిల్ వారికి సాదర స్వాగతం పలికారు. గోవిందరాజస్వామి ఆలయంలో అర్చకులు వరయో గుల ప్రసాద్, కాలభైరవ ఆలయంలోని అర్చకులు వర యోగుల వేణుమాధవ్ స్వామి, అభయాంజనేయ స్వామి ఆలయంలోని అర్చకులు జగన్నాథం వేణు, వరయోగుల అరుణ్ స్వామి అర్చన, వేద ఆశీర్వదాన్ని అందించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందాద్రి సేవాదళ్ ఉపాధ్యక్షులు సాయి తేజ్ పటేల్, సేవాదళ్ సహాయ కార్యదర్శి ధనలక్ష్మి , సేవాదళ్ కోఆ ర్డినేటర్ బల్లుకూరి వాణి, సేవాదళ్ మీడియా కోఆర్డినే టర్ చెమ్మల సాగర్ తదితరులు పాల్గొన్నారు. దేవాల యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చింతాకుల అనిల్ వారికి వివరించారు. దేవాలయాన్ని దర్శించడం ఎంతో ఆనందంగా ఉందని ఆర్‌డిఓలు సుమ, ఉమారాణి రెడ్డి తెలిపారు.

## ప్రజా ప్రతినిధులకు సన్మానం



ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో 39 గ్రామాల్లో వార్డు సభ్యులు, ఉప సర్పంచ్‌లుగా గెలుపొందిన ప్రజా ప్రతినిధులను 87....88 తోటి పదవ తరగతి బ్యాచ్ మిత్రులు హృదయపూ ర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌ని ప్రత్యేకంగా అభినందిస్తూ మిత్రులు సన్మాన పత్రం అందజేశారు. క్రమశిక్షణ, పట్టుదల, సేవా దృక్పథంతో బాల్యం నుండే ఎదిగిన ఆయన నేడు ప్రజల ఆశలకు ప్రతినిధిగా నిలవడం అందరికీ గర్వకా రణమని మిత్రులు పేర్కొన్నారు. సామాన్య కుటుంబ నేపథ్యం నుండి వచ్చి విద్యాభివృద్ధి కోసం సాగించిన నిరంతర పోరాటమే ఆయనను ప్రజా నాయకుడిగా తీర్చిదిద్దిందని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా అధికారాన్ని బాధ్యతగా స్వీకరించిన ఈ ప్రజా ప్రతిని ధుల పాలనలో గ్రామాలు సుభిక్షంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం యువతకు స్ఫూర్తి నిస్తూ, ప్రజాసేవలో నిజాయితీకి నిలువెత్తు ఉదాహర ణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పనికర వార్డు సభ్యుడుగా ఎన్నికైన పైండ్ల రాములు, తొన్నగడ్డ తండ సర్పంచ్ శారదా, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు రావుల మధుకర్ రెడ్డి, కొత్త రామ్‌రెడ్డి, ఇనుగాల శ్రీధర్‌రెడ్డి, పైండ్ల వెంకన్న, పాల్గొన్నారు.

## రక్తదానం జీవదానం

ప్రజాపక్షం/నర్సంపేట : రక్తదానం జీవదానం అని డఫోడిల్స్ పాఠ శాల చైర్మన్ శ్రీచింతల నరేందర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని డఫోడిల్స్ ఉన్నత పాఠశాలలో ఆదివారం కీర్తిశేషులు అరుణ జ్ఞాప కార్థం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 300 మందికి పైగా దాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఆ సందర్భాంగా నరేందర్ మాట్లాడుతూ రక్తదానం జీవదానం. మానవ సేవే మాధవ సేవ అనే నినాదాన్ని నిజం చేస్తూ, తల్లిదండ్రులు, పాఠ శాల్లో విద్యాను అభ్యాసించిన పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, ఇతర పాఠశాలల సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాడం జరిగిందన్నారు. వరంగల్ జిల్లా బిజెపి కార్యదర్శి గోగుల రాణాప్రతాప్ రెడ్డి రక్తదానం చేసినవారిని అభినందించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల సెక్రటరీ కీర్తనరోహిత్, ప్రిన్సిపాల్ అజీమోద్దీన్, ఆకాడమిక్ డీన్ ఇందుమతి , వైస్ పిన్సిపాల్ రీటా, విజయలక్ష్మి , ఇంచార్జీలు శశికళ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చంద్రగొండ సర్పంచ్‌కు సన్మానం

ప్రజాపక్షం/నెక్కొండ: ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి విజయం సాధించిన చంద్ర గొండ గ్రామ సర్పంచ్ బక్కి కవితను సన్మానించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు, నెక్కొండ మేజర్ గ్రామ పంచా యతీ 11వ వార్డు సభ్యురాలు రామారావు శిరీష రాము, నెక్కొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలి పారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవా లని నాయకులు సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాపక్షం/రాయపర్తి: ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి అన్నారు. ఆది వారం మండల కేంద్రంలోని కుమ్మరివాడలో వరద కాలువ మురుగు నీటితో నిండి పోవడం వలన పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. స్థానిక ప్రజలు సమస్యను తన దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించి సర్పంచ్ జేసిబి సహాయంతో పరిసరాలను శుభ్రం చేయిం చారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రాంచంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎండి మహమూద్, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ కుంట రమేష్, నాయకులు గారె శ్రీనివాస్, చేగొండ ప్రశాంత్, కొండేటి రాజు, తదిత రులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి విద్యా సదస్సులో వరంగల్ ఉపాధ్యాయుడి ప్రతిభ

ప్రజాపక్షం/వరంగల్: నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పోగు అశోక్ జాతీయ స్థాయిలో తన ప్రతి భను చాటారు. న్యూఢిల్లీకి చెందిన జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో రాజస్థాన్‌లోని అజ్మీర్ రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో డిసెంబర్ 22 నుండి 24 వరకు మూడు రోజుల పాటు జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొన్న అశోక్, ఎన్‌హన్సింగ్ ట్వంటీ ఫస్ట్ సెంచరీ స్కిల్స్ ఇన్ సెకం డరీ స్కూల్ స్టూడెంట్స్ (సెకండరీ పాఠశాల విద్యార్థులలో 21వ శతా బ్దపు నైపుణ్యాలను పెంపొందించడం) అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన ఈ పత్రం పట్ల ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ప్రొఫెసర్ దినేష్ ప్రసాద్ సక్లానీ, జాయింట్ డైరెక్టర్ ప్రకాష్ చంద్ర అగర్వాల్, అజ్మీర్ ప్రిన్సిపాల్ సుచిత ప్రకాషలు ప్రశంసలు కురిపిస్తూ, అశోక్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గతంలో రాష్ట్ర స్థాయి సెమినార్లలో వరుసగా ఆరుసార్లు, గత ఏడాది జాతీయ సదస్సులోనూ పాల్గొన్న అనుభవం అశోక్‌కు ఉంది. జాతీయ వేదికపై జిల్లా ఖ్యాతిని నిలిపిన ఉపాధ్యాయుడు పోగు అశోక్‌ను ఎస్‌సీ ఈఆర్‌టీ డైరెక్టర్ గాజర్ల రమేష్, డీఈఓ రంగయ్య నాయుడు, ఏఎంఓ సుజన్ తేజ, డీసీఈబి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మ రియు సహచర ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## రఘునాథపల్లి నూతన సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే రాజయ్య శుభాకాంక్షలు

ప్రజాపక్షం/రఘునాథపల్లి: ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నిక లలో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన రఘునాథపల్లి సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్‌లతో పాటు మాజీ జెడ్పీటీసీ బొల్లం మనికంఠ (అజ య్)లను ఆదివారం స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమార్‌గౌడ్, విజయ్, కిరణ్, హరీష్, బాలరాజు, కుమార్, పాల్గొన్నారు.

## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా ఖాజా మొహినుద్దీన్ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బచ్చన్నపేట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా పోచన్నపేట సర్పంచ్ ఖాజా మొహినుద్దీన్ ఉరఫ్ ఫిరోజ్ని పార్టీ పరంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్రి రమణారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, రాధ, పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో శ్రీసరోజినీ కంటి హాస్పిటల్ వారు బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ శిబిరంలో దాదాపు 500 మంది పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండో వార్డు సభ్యులు ప్రశాంత్, 9వ వార్డు మెంబర్ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ పెద్దికి శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** స్థానిక సంస్థల ఎన్నికలలో దేవరుప్పుల గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన పెద్ది కృష్ణమూర్తిగౌడ్‌ను తన తోటి ఎస్ఎస్‌సీ మిత్రులు మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వెంకటేశ్వర్లు, మహేంద్ర చారి, సతీష్‌కుమార్, శేఖర్, శ్రీనివాస్, రవి, యాకన్న, షబ్బీర్, రవీందర్, యాదగిరి, యాకూబీ, సునీత, అరుణ, చంద్రకళ, మహేందర్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

## గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా: సర్పంచ్ సుభాష్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** గ్రామస్థుల సహకారంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఆదివారం సర్పంచ్ సుభాష్ మండలంలోని షాపెల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా లింగంపల్లి దామోదర్ ఇంటి నుండి తాళ్లపెల్లి యాదగిరి ఇంటి వరకు ఉన్న రోడ్డు వెహికిల్స్ వెళ్లడానికి వీలు లేకుండా ఉన్న రోడ్డును డోజర్ సహాయంతో మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మమత రాజు, వార్డు మెంబర్స్ లలిత, పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజ సేవలో లయన్స్‌క్లబ్ ముందంజ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సమాజ సేవలో లయన్స్‌క్లబ్‌లు ఎపుడూ ముందు వరుసలో ఉంటాయని లయన్స్‌ప్రతినిధులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో లయన్ ఘనపూర్ శాఖ ఆద్వర్యంలో జపర్గడ్‌లో నూతన లయన్స్‌క్లబ్‌ను ఏర్పాటుచేశారు. లయన్స్‌క్లబ్ ఘనపూర్ వారిచే లయన్ పుట్ట హరి కిషన్ రెడ్డి ఎస్‌వీడీజీ, ఎక్స్‌టెన్షన్ చైర్మన్‌గా లయన్ ఆమంచ మధుసూధన్, కో ఎక్స్‌టెన్షన్ చైర్మన్‌గా లయన్ ఎం కరుణాకర్‌రెడ్డి గైడింగ్ లయన్‌గా లయన్స్‌క్లబ్ జాఫర్‌గడ్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ హరి కిషన్‌రెడ్డి, ఎఫ్‌వీడీజీ నరహరి, సుధాకర్ రెడ్డి, పీడీజీ కన్న పరుశరాములు, అధ్యక్షుడు వేణు, కార్యదర్శి నరేష్,అశోక్ పాల్గొన్నారు.

## 29 అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం విజయవంతం



**ప్రజాపక్షం/నడికుడా:** గత ప్రభుత్వం 2019– 2024 మధ్య చేసిన అభివృద్ధి పనులు భాగంగా పెండింగ్ బకాయి 530 కోట్లు, మన ఊరు మనబడి పనుల కింద 700 కోట్లు విడుదల చేయాలని, ఇప్పుడున్న ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచినా ఆ బిల్లులు ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బంది గురి చేయడం జరిగిందని నడి కూడా మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు తెలిపారు. రెండు సంవత్సరాల నుండి సర్పంచుల ఎలక్షన్ పెట్టకుండా కనీసం కేంద్రం నుంచి వచ్చే నిధులు 15వ ఫైనాన్స్ నిధులు రాక అప్పుడున్న మాజీ సర్పంచుల పదవి కాలంలో కేంద్రం నుంచి 15వ ఫైనాన్స్ నుండి వచ్చిన 530 కోట్లు వచ్చినా కూడా గత సర్పంచ్లకు ఇవ్వకుండా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకోవడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాల నుండి గత సర్పంచులు అప్పులపాలై రోడ్డు మీద పడ్డా కూడా పట్టించుకోకుండా మమ్ములను అడగకపోతే అరెస్టులు చేసి కేసులు పెట్టి ఇబ్బంది గురిచేయడం జరిగిందని,సర్పంచ్ ఎన్నికలు జరిగినాయి కాబట్టి కేంద్రం నుంచి వచ్చే 15 ఫైనాన్స్ నుండి మూడు వేల కోట్లు నిధులు విడుదల జరుగుతాయని, కాబట్టి గ్రామపంచాయతీ నిధులు గాని, మన ఊరు మనబడి పనుల కింద నిధులు విడుదల చేయాలని కోరారు. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు, బిజెపి, ఎంఐఎం గట్టిగా తమ బాధను వినిపించి ప్రభుత్వాన్ని మెడలు వంచి కేంద్రం నుంచి వచ్చే 15వ ఫైనాన్స్ నిధుల నుండి ఇప్పించా లని కోరుతున్నామని, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడించడం జరుగుతుందని తెలిపారు. మాజీ సర్పంచ్ లు ముస్తాల పెళ్లి సర్పంచ్ బొట్ల సంధ్య రవీందర్, రాయపర్తి సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి, పులిగిల్ల సర్పంచ్ పాలకుర్తి సదానందం కోరారు.

## విజయవంతమైన తీవ్ర గుండె సమస్య చికిత్స



**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ :** మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లోని వైద్యులు తీవ్రమైన గుండె సమస్యతో ఆసుపత్రికి వచ్చిన 47 ఏళ్ల పురుష రోగికి విజయవంతంగా చికిత్స అందించారు. ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చిన ఈ రోగికి గతంలో ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ (ఐహెచ్ డి), మధుమేహం మరియు అధిక రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయి.గమనించదగ్గ విషయం ఏమిటంటే, ఈ రోగి కొన్ని రోజుల క్రితమే అదే ఆసుపత్రిలో కొరోనరీ యాంజియోగ్రఫీ చేయించుకున్నారు. అయితే, లక్షణాలు మరింత తీవ్రంగా మారడంతో తిరిగి ఆసుపత్రికి వచ్చారు. తదుపరి పరీక్షల్లో అతనికి డబుల్ వెసెల్ కొరోనరీ ఆర్టరీ డిసీజ్ ఉండటంతో పాటు, ఎడమ ప్రధాన ధమనిగా పరిగణించబడే ఎల్ఏడీ (ఎల్ఏడి) ఆర్టరీలో 100 శాతం బ్లాకేజ్ ఉన్నట్లు గుర్తించారు. అదనంగా స్టెంట్ థ్రాంబోసిస్ కూడా ఉండటం వల్ల ఈ కేసు అత్యంత సంక్లిష్టంగా, ప్రమాదకరంగా మారింది.ఈ అత్యవసర పరిస్థితిలోకన్సల్టెంట్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆర్ నాయకత్వంలో రోగికి తక్షణమే ఆధునిక గుండె చికిత్స చేపట్టారు. తీవ్రమైన ప్రమాదం ఉన్నప్పటికీ, ఆరోగ్య పరిస్థితిలో స్పష్టమైన మెరుగుదల కనబరిచాడు. అతనికి యాంటీప్లేట్‌లెట్ థెరపీ, రక్తపోటు నియంత్రణ మందులు, స్టాటిన్లు, డయూరెటిక్స్, ఇతర సహాయక చికిత్సలు అందించారు. ఈ సంఘటన అత్యంత సంక్లిష్టమైన, ప్రాణాపాయ గుండె అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఆధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణులు, సమయోచిత నిర్ణయాల వల్ల రోగి ప్రాణాలు కాపాడబడినట్లు తెలిపారు.

## నూతన సర్పంచ్‌లకు ఘనసన్మానం



**ప్రజాపక్షం/వేలేరు :** మండలంలో ఇటీవల సర్పంచ్‌లు గెలుపొందిన సర్పంచ్‌లు వేలేరు మండలకేంద్రానికి చెందిన బిల్ల యాదగిరి,శాలపల్ల గ్రామానికి చెందిన కూరపాటి అశోక్ ను,ఆదివారం వివిధ గ్రామాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా జెఎసి పక్షాన పద్మశాలి సంఘం అధ్యక్షులు చందా మల్లయ్య,పోప అధ్యక్షులు కూరపాటి హాస్పిటల్ అధినేత కూరపాటి రమేష్,పద్మశాలి సంఘం ప్రధానకార్యదర్శి రాజేంద్రప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రెటరి బింగి శ్రీనివాస్ తదితరులు హాజరై సర్పంచ్‌లకు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలే నూతనంగా సర్పంచ్‌లుగా పద్మశాలి కులం నుండి గెలుపొందిన అభ్యర్థులను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగిందని ఐదేల్ల పాలనలో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కూరపాటి రమేష్,గ్రామఅధ్యక్షుడు ప్రభాకర్,మాజీసర్పంచ్ బిల్ల వెంకటేశ్వర్లు,మార్కండేయ,డా,మురలీధర్, రవి, బిల్ల విజయ,ఉపసర్పంచ్ ఎర్రగొల్ల రమేష్, కొమురయ్య పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరం ఏర్పాటు



**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం వరికోల్ గ్రామంలో సర్పంచ్ దొగ్గేల కుమారస్వామి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరంలో వరికోల్ సర్పంచ్ దొగ్గేల కుమారస్వామి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా వరికోలు గ్రామ ప్రజలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరికోల్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత కంటి పరీక్ష, ఉచిత కళ్ల జోళ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా వరికోల్ గ్రామంలో 5 వేల పైచిలుకు ఉండే గ్రామంలో 4 చోట్ల గ్రామ పంచాయతీతో పాటు ప్రభుత్వ పాఠశాల,రెడ్డి,ముదిరాజ్ కమ్యూనిటీ హాల్స్ లో కంటి వైద్య పరీక్షలు శిబిరాలు ఏర్పాటు చేశామని గ్రామానికి చెందిన దాదాపు 1538మంది కి కంటి పరీక్షలు చేయగా కంటి సమస్యలు ఉన్న 1100 మందికి కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించడం జరిగిందని ఆపరేషన్ అవసరమున్నా వారిని గుర్తించి వారికీ ఉచిత ఆపరేషన్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వరికోలు గ్రామ ప్రజలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వర్డుసభ్యులు మాజీ వైస్ ఎంపీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## లంబాడా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా సునీల్ రాజు, యోగి

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండల కేంద్రంలోని బోజ్జనాయక్ తండాలో ఆదివారం లంబాడా కుల సంఘం కమిటీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించారు. అధ్యక్షులు బానోత్ పర్తి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నిక కమిటీలో అధ్యక్షులుగా బానోత్ సునీల్, జరుప్ల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బానోత్ యోగి, కార్యదర్శిగా అజ్మీర రమేష్, కమిటీ సలహాదారులుగా బానోత్ రవి, జరుప్ల రమేష్ లు ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.. లంబాడా కుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధి, ఐక్యత, విద్యాఉద్యోగ అవకాశాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తండా అభివృద్ధితో పాటు యువత సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. కమిటీ ఎన్నిక విజయవంతంగా జరగడంపై కుల పెద్దలు, మహిళలు, సంఘ సభ్యులు నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జగన్ నాయక్, కపిల్, రాజేందర్, లలెందర్, రవి, గోపాల కృష్ణ, జవహర్ నాయక్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎటిఎంలో చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ఏటీఎం కేంద్రాలకు కన్నం వేసి చోరీలకు పాల్పడుతున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అంతర్ రాష్ట్ర ముఠాకు చెందిన ఏడుగురు నేరస్థులను సిసిఎస్, కాజీపేట పోలీసులు సంయుక్తంగా పట్టుకొని, వీరి నుండి పోలీసులు 5లక్షల 10వేల రూపాయల నగదు, రెండు కార్లు, ఏడు సెల్‌ఫోన్లు, నేరానికి వినియోగించే ఐరన్ ప్లెట్లను, డూప్లికేట్ తాళం చెవులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులలో ఆరిఫ్ ఖాన్,ఖారెడా గ్రామము, సర్ఫరాజ్ , బీజ్వాడ నారోక గ్రామము,యం.ఆష్ మహ్మద్, షాపుస్ ఖాన్, మోరేడా గ్రామం, షారూఖాన్, మోరేడా గ్రామము, అస్లాం ఖాన్,మోరేడా గ్రామము, యం.షారుఖాస్, మహావకార్డ్, గ్రామము, సమీర్ ఖాన్, ఖారెడా గ్రామం ఉన్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులందరు మాల్కిడా తాలుకా, అల్వార్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించడం జరిగింది. అరెస్టుకు సంబందించి వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి కవిత వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితులందరూ ఒకే ప్రాంతానికి చెందినవారు కావడంతో వీరి మధ్య పరిచయం వుండటంతో నిందితులందరు కలిసి మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారు. ఈ సంపాదన వీరి జల్సాలకు సరిపోకపోవడంతో నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఓ పరిచయస్తుడి ద్వారా ఎస్.బి.ఐ బ్యాంక్‌కు సంబంధించిన ఏటీయం కేంద్రాల్లో ఏర్పాటు చేసే మిషన్లకు సంబందించి పెర్టో కంపెనీ చెందిన ఏటీఎం మిషన్‌లో వున్న లోపాలను ఈ ముఠా సభ్యులు అధ్యానయం చేయడంతో పాటు, ఇలాంటి ఏటీఎం మిషన్ తెరుచేందుకు వీలుగా నకిలీ తాళం చెవులను తయారు చేసుకున్నారు. దీనితో ఈ ముఠా ముందుగా పెర్టో కంపెనీ చెందిన ఏటీఎం మిషన్ వున్న కేంద్రాలకు వెళ్లి సదరు ఏటీఎం కేంద్రంలోకి చోరబడి నిందితులు తమ వుద్ద వున్న నకిలీ తాళంతో ఏటీయం మిషన్ ముందు భాగంలో తెరిచి డబ్బులు బయటకు వచ్చే మార్గంలో ఏవరు గుర్తుపట్టని విధంగా ఓ ఇనుప ప్లెటును గమ్ పెట్టి అమర్చేవారు. ఆ తరువాత ఖాతాదారుడుకి ఏటీయం సెంటర్ నుండి నగదు డ్రా చేసినట్లుగా ఫోన్‌కు మేసెజ్ రావడం కూడా జరుగుతుంది. ఆ తరువాత ఖాతాదారులు బ్యాంకు కు పిర్యాదు లు చేయడం జరిగింది.

ఈ ముఠా సభ్యులు ఈ తరహా ఏటీయం మిషన్లు వున్న ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, అంద్రప్రదేస్, మధ్యప్రదేశ్, పంచిమ బెంగాల్ , కేరళ రాష్ట్రాల్లో మొత్తం 40 కి పైగా చోరీలకు పాల్పడ్డాడరు.ఇదే తరహా చోరీలు చేసేందుకు వరంగల్ ట్రై సిటికి రెండు కార్లలో చేరుకున్న ఈ ముఠా ముందుగా నగరంలో పెర్టో ఏటీయం మిషన్లు వున్న ఏటీయం కేంద్రాలు గుర్తించి గత నవంబర్‌తో నుండి ఇప్పటి వరకు 7 ఏటీయం కేంద్రాల్లో ఈ ముఠా సభ్యులు చోరీలకు పాల్పడి మొత్తం 12లక్షల 10వేల రూపాయల చోరీకి చేసారు. వీరిని విచారిస్తున్న క్రమంలో తేలింది ఏమిటంటే, వీళ్ళ లాగే కొంత మంది రాజస్థాన్ కు చెందిన యువత ముఠాలుగా ఏర్పడి దేశం లోని వివిధ రాష్ట్రాలలో ఇలాంటి నేరాలు చేస్తున్నారని తెలిసింది. ఈ ముఠా సభ్యులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన పోలీస్ ఉన్నతాదికారులతో పాటు సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్ రాఘవేందర్, కాజీపేట్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఏఏఓ సల్మాన్ పాషా, కాజీపేట ఎస్.ఐలు నవీన్‌కుమార్,లవణ్ కుమార్, సిసిఎస్ ఎస్.ఐ శ్రీనివాస్ రాజు, హెడ్ కానిస్టేబుళ్ళు మహేశ్వర్, శ్రీనివాస్ కానిస్టేబుళ్ళు విష్ణు, కుమారస్వామి, శ్రీధర్, హన్మంతు, వినోద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.

# గ్రామీణ ఉపాధి హామీపై కేంద్రం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

## జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ విషయంలో కేంద్రం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టి 141వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాంబాబు హాజరై కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ నేతృత్వంలో, ప్రధాని మన్మోహన్ సింగ్ సారథ్యంలో ఆగష్టు 25 తేదీ, 2005లో గ్రామాలలో నివసించే ప్రజలు ఉపాధి దొరకక వలసలు వెళ్లిపోతుంటే గ్రామాలలో వలసలను నివారించడానికి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంఎన్ఆర్ ఈజీఏ) చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతంలో నివసిస్తూ ఉపాది కొరకు



ఎదురు చూసే వయోజనులకు జాబ్‌కార్డు అందించి సంవత్సరంలో గ్రామ పరిధిలో 100 రోజులు పనిదినాలు కల్పించి కనీస వేతనం అందించడమే ఈ పథకం యొక్క ఉద్దేశ్యమన్నారు. ఈ పథకాన్ని నీరు గార్చేలా తెచ్చిన నల్లచట్టాన్ని కేంద్రం ఉపసంహరించేవరకు కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విషయంలో తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మహేందర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, ఇబ్రహీం పాషా, రవి, యువరాజ్, నరసింహులు, మోతీలాల్, సోమనాథం, వార్డు సభ్యులు రాములు, కృష్ణ, గ్రామపార్టీ అధ్యక్షుడు రవి, తదితరులు పాల్గొన్నారు.

# తుపాకులగూడెంలో ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాపక్షం/కన్నాయిగూడెం:మండలంలోని తుపాకులగూడెం గ్రామంలో ఉచిత దంత వైద్య శిభిరాన్ని దంత వైద్యులు డాక్టర్ సుస్మిత మాడిశెట్టి ఎండిఎస్, ఎస్ఆర్(ఉస్మానియా) డాక్టర్ తోట నాగరాజ్ ఎండిఎస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశిభిరంలో 200 మంది ప్రజలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుపాకులగూడెం సర్పంచ్ స్వప్న ప్రేమ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నియామక పత్రాల అందజేత

**ప్రజాపక్షం/ములుగు:** జిల్లాలోని టాస్క్ శిక్షణ కేంద్రం ద్వారా తుది దశ మూల్యాంకనంలో ఎంపికైన 12 మంది విద్యార్థులకు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ తన ఛాంబర్‌లో టెలిపెర్మార్మెన్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ నుండి జారీ చేసిన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జిల్లాలోని టాస్క్ ములుగు రీజినల్ సెంటర్‌లో టెలిపెర్మార్మెన్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో డిసెంబర్ 1, 2025న ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 60 మంది విద్యార్థులు పాల్గొనగా, మొదటి దశ స్క్రీనింగ్ అనంతరం 22 మంది విద్యార్థులు రెండవ దశకు ఎంపికై, వారికి సంస్థ ద్వారా ఒక వారం రోజు శిక్షణ అందించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, ములుగు రీజినల్ సెంటర్ మురళీ కృష్ణ, ఎంపికైన 12 మంది విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి పేరు తొలగించడం అప్రజాస్వామికం

**ప్రజాపక్షం/కాటారం:**జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్ముని పేరు తొల గించడం అప్రజాస్వామికమని కాంగ్రేస్ నాయకులు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరి అప్రజాస్వామికమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు,పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలకేంద్రంలో కాంగ్రేస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ కాంగ్రేస్ పార్టీ జెండా ఆవిశ్కరించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఐక్యత,లౌకికత,సామాజిక న్యాయం,ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడమే కాంగ్రేస్‌పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.కాంగ్రేస్‌పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళలదుకు ప్రతి కాంగ్రేస్ కార్యకర్త కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం అనైతికం పాధిహామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అనైతికమని కాంగ్రేస్‌పార్టీ నాయకులు ఆరోపించారు.ఉపాధిహామీ పథకం నుంచి మహాత్ముని పేరు తొలగించడాన్ని నిరసిస్తూ జాతీయరహదారిపై కొంతసేపు బైఠాయించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.అనంతరం బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమని అన్నారు.అప్పటి యూపిఏ ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని తెచ్చిందని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్నినిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాణీ బాయి,మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదాకర్,వార్డు సభ్యులు అస్రార్ ఖురేషి,గడ్డం స్వామి,నయ్యూమొద్దీన్,నాయకులు విలాస్‌రావు,కోట సమ్మయ్య, తడకల జగదీశ్,రాఘవేంద్ర,రవి చందర్,బుర్రి శివ రాజ్,చక్రధర్,శాహినుల్లా ఖాన్,తదితరులు పాల్గొన్నారు.



**ఎడపల్లి:**మండలంలోని ఎడపల్లి గ్రామంలో సర్పంచ్ మోతె నీలా రాణి సాంబయ్య, ఉపసర్పంచ్ రాజముద్దుల కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రేస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా ఆవిశ్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ భూ సంస్కరణల ద్వారా రైతులకు హక్కులు కల్పించిన ఘనత కాంగ్రేస్‌పార్టీదేనని అన్నారు.పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామ స్వారాజ్యాన్ని కాంగ్రేస్ పార్టీ అమలు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

**కన్నాయిగూడెం:** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్టాలో తోడుగా నిలుస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి ముమ్మరంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిధ హోదాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** రాష్ట్రంలో గౌరవమైన పదవిలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వెలమ కులసంఘాన్ని విమర్శించడం సరైంది కాదని భూపాలపల్లి జిల్లా పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ మనోహర్ రావు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి వెలమ జాతిని కించపర్చే విధంగా మాట్లాడాన్ని ఈ సందర్భంగా ఖండించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సీఎం ఈ విధంగా కులాలను విమర్శించడం ఆయన విజ్ఞతకే వదిలిపెడుతున్నామన్నారు. ఏదైన రాజకీయ కక్షలు ఉంటే మాజీ సీఎం కేసీఆర్ పైన వ్యక్తిగత ఆరోపణలు చేసుకుంటే తమ కులసంఘానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో వెలమ సంక్షేమ సంఘానికి 20 గుంటల వరకు ప్రభుత్వ



భూమిని కేటాయించి, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని, రూ.1 కోటి నిధులు మంజూరుచేయాలని కోరారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా వెలమ కులానికి చెందిన అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలన్నారు. సమావేశంలో నాయకులు కరుణాకర్ రావు, గోవర్ధన్ రావు, బాబురావు, కొల్గూరి సంజీవరావు, నవీన్ రావు, ఏం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణం పోసిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణం పోసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజులలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్ నాయక్, సర్పంచ్‌లు శ్రీనివాస్, రమ్య, ప్రశాంత్, లక్ష్మి చంద్రయ్య, సుధాకర్, మల్లారెడ్డి, స్వరూప, శ్రీనిఇవాస్, కుమారస్వామి, బాలాజీ నాయక్, కుమారస్వామి, నాయకులు సోమేశ్వర్, శ్రీనివాస్, బాలరాజు, మహేందర్, అశోక్, రమేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకాన్ని తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అద్యక్షుడు గిరగాని కుమారస్వామిలు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో వలసలు తగ్గాయని, గ్రామాల మౌళిక వసతులు పెరిగాయని కావున ఈ పథకాన్ని తిరిగి ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, నాయకులు సోమయ్య, కుమార్, దేవేందర్, సోమిరెడ్డి, వెంకన్న, మణెమ్మ, భాస్కర్, కృష్ణమూర్తి, ఆదినారాయణ, కిషన్ నాయక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జాకారం ఉప సర్పంచ్‌కి సన్మానం



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**ములుగు జిల్లా జాకారం గ్రామానికి చెందిన స్వేరోస్ నాయకుడు బోట్ల కార్తీక్ ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యులు గా గెలిచి జాకారం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా నియామకం అయ్యాడు. ఆదివారం ఏటూరునాగారం వచ్చిన సందర్భంగా తెలంగాణ స్వేరోస్ నాయకులు బోట్ల కార్తీక్ ఉప సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వావిలాల రవితేజ, కిషోర్ కుమార్, ఏండి పాషా, రాజ్ కుమార్, మహేందర్, సతీష్, లక్ష్మీనారాయణ, ఉమేష్, నర్సింగారావు, ప్రదీప్, స్వేరోస్ పాల్గొన్నారు.

# సమాజ సేవలో లయన్స్‌క్లబ్ ముందంజ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సమాజ సేవలో లయన్స్‌క్లబ్‌లు ఎపుడూ ముందు వరుసలో ఉంటాయని లయన్స్‌ప్రతినిధులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో లయన్ ఘనపూర్ శాఖ ఆద్వర్యంలో జపర్గడ్‌లో నూతన లయన్స్‌క్లబ్‌ను ఏర్పాటుచేశారు. లయన్స్‌క్లబ్ ఘనపూర్ వారిచే లయన్ పుట్ట హరి కిషన్ రెడ్డి ఎస్‌వీడీజీ, ఎక్స్‌టెన్షన్ చైర్మన్‌గా లయన్ ఆమంచ మధుసూధన్, కో ఎక్స్‌టెన్షన్ చైర్మన్‌గా లయన్ ఎం కరుణాకర్‌రెడ్డి గైడింగ్ లయన్‌గా లయన్స్‌క్లబ్ జాఫర్‌గడ్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్ హరి కిషన్‌రెడ్డి, ఎఫ్‌వీడీజీ నరహరి, సుధాకర్ రెడ్డి, పీడీజీ కన్న పరుశరాములు, అధ్యక్షుడు వేణు, కార్యదర్శి నరేష్, కోశాధికారి అశోక్ పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరును ప్రవేశపెట్టింది. నేడు కేంద్ర ప్రభుత్వం తొలగించడం విరమించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు తమ నిరసన వ్యక్తం చేశారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి స్వతంత్రాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఆశయ సాధనలో భాగంగా పేద ప్రజల ఉపాధి కోసం ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఇజిఎస్ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టి జాతిపితను కాంగ్రెస్ పార్టీ గౌరవించిందని, కానీ నేడు కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై అక్రోషంతో గాంధీ పేరుని తొలగించి అవమాన పరుస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వెంటనే కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా మహాత్మ గాంధీ పేరుతోనే కొనసాగించాలని, లేనియెడల దేశ వ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రావు , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి బాల కిషన్, వివిధ గ్రామాల సర్పంచులు, శశిధర్ రెడ్డి, మాన్య



నాయక్, హరికృష్ణ, నాయకులు శేఖర్, చెన్నప్ప, చంద్రశేఖర్, కిరణ్, శ్రీశైలం, సిద్ధూ, బేతయ్య, బాల్రాజ్, శ్రీనివాస్, విఠల్, కేశా నాయక్ సాయిబాబా, జైపాల్, ఆంజనేయులు, నాగరాజు, మదర్, కృష్ణ, హన్మే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గ్రామ సంకీర్త

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** పుష్య ధనుర్మాసాలను పురస్కరించుకొని ఆదివారం అల్లాదుర్గంలో నిర్వహించిన గ్రామ నగర సంకీర్తన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆరోగ్య, భాస్కర పేరుతో గ్రామంలోని దేవాలయాల లో మొట్ట మొదటిసారిగా గ్రామ దేవతల సందర్శనతో పాటు ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ అర్చకులు శీలం కోట ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా, భక్తిశ్రద్ధలతో, భజనలు, కీర్తనలతో స్థానికంగా ఉన్న ప్రముఖ దేవాలయాలు వెంకటేశ్వర స్వామి, వీరభద్ర, రేణుక ఎల్లమ్మ, కేశనాథ స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, హనుమాన్, శివాలయలు, పోలేరమ్మ, దుర్గమ్మ, పోచమ్మ, కట్ట మైసమ్మ, సంగమేశ్వర దేవాలయాలుతో పాటు ఆయా దేవాలయాల్లో వందలాది మంది భక్తులు సంకీర్తన సందర్శనలో భాగంగా ఆలయాలలో కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో గ్రామ ప్రజలు ఒకేరోజు 57 దేవాలయాలను సందర్శించి తమ భక్తిని చాటుకున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంచరించుకుంది.

## కెసిఆర్ వైపు... బిజెపి, కాంగ్రెస్ నేతల చూపు

ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** రాష్ట్రంలో గులాబీ అధిపతి కేసీఆర్ కు ఎదురు లేదని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్, బిజెపిల ఆనవాళ్లు ఉండవని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం వర్గల్ మండలం నాచారంలో పలువురు నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.సిఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనపై విసుగు చెందుతున్న పేదలు, రైతులు, యువత, కార్మికులు సర్పంచ్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పగా, ఆ పార్టీల నేతల చూపంతా కేసీఆర్ వైపు ఉన్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను పక్కదోవ పట్టిస్తూ కెసిఆర్ కుటుంబం లక్ష్యంగా విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పేదల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందని, అభివృద్ధి, సంక్షేమం కేవలం బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యపడుతుందని ప్రజలు ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. కాగా మున్సిపల్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని వివరించారు.

## కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను

**ప్రజాపక్షం/కొల్చారం:** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అప్పాజీ పల్లి గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్( గజిని) స్పష్టం చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలనలో పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాలు వృద్ధాప్య పెన్షన్లు సకాలంలో అందుతాయని పేద ప్రజల సంక్షేమం కొరకే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కొల్చారం తోపాటు కిష్టాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన మాల సంఘం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఆదివారం రోజున మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచి ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు మాల కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన సంఘం ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నస్కల్ గ్రామ మల పోచమ్మ గుడి ఆలయ ఆవరణలో ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచి అంజమ్మ ఉప సర్పంచ్ దేవరాజు తోపాటు 9 మంది వార్డు మెంబర్లను మాల సంఘం కుల పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానం చేయడం జరిగిందని, పాలకవర్గం కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామంలోని ప్రతి వార్డులో సమస్యలను సమిష్టిగా పరిష్కరించాలని తెలపడం జరిగింది. వీరికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మెమొంటోళ్లను అందజేస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మార్గంలో సమానత్వంలో ఆలోచనలో ముందడుగు వేయా



లని ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా సమానత్వంతో గ్రామాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల కుల సంఘం అధ్యక్షులు మన్నె రవి, దుబాసి పెద్ద సాయిలు, సంజీవ్ (డిబిఎఫ్) రాజ్యం, రాజు, నర్సింలు, ప్రభాకర్, శ్రీనివాస్, మైసయ్య, బాల నర్స, నాగయ్య, జైలు, ప్రశాంత్, నాగరాజు, నరేష్, మాల కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల కేంద్రం కౌడిపల్లిలో ఇటీవల జరిగిన సర్పంచుల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్‌ను ఆయన చిన్ననాటి మిత్రులు ఘనంగా సన్మానించారు. పదవ తరగతి 19992000 బ్యాచ్‌కు చెందిన స్నేహితులంతా ఆదివారం కౌడిపల్లి ఎల్లమ్మ ఆలయం వద్ద కలిసి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ, చిన్న స్థాయి నుంచి రాజకీయ ప్రయాణం ప్రారంభించి, గత 20 సంవత్సరాలుగా అంచెలంచెలుగా ఎదుగుతూ మేజర్ గ్రామపంచాయతీ అయిన కౌడిపల్లిలో సర్పంచ్‌గా గెలుపొందడం అభినందనీయమని అన్నారు. ప్రజల విశ్వాసంతో ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణమని పేర్కొంటూ చంద్రం కృష్ణ గౌడ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే, గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి కౌడిపల్లిని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, పోచ గౌడ్, శరత్ కుమార్, కృష్ణ గౌడ్, మహేష్, శంకర్ గౌడ్, మహేందర్, రమేష్ గౌడ్, రామ్మోహన్, నిజాం, రమేష్, నాగరాజు, గణేష్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంటలో కాంగ్రెస్ గ్రామ కమిటీ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధి కల్వకుంట గ్రామ కాంగ్రెస్ కమిటిని ఆదివారం ఆ పార్టీ నాయకులు చింతల స్వామి, మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రంగ రాజకిషన్, ఎండి బషీర్ వార్డు సభ్యులు పవన్ కళ్యాణ్, రాజేష్, రంగ కృష్ణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

కాగా గ్రామ అధ్యక్షుడిగా బొజ్జ భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షునిగా రంగ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నె మహేష్, కోశాధికారిగా బాస మహేష్, సహాయ కార్యదర్శిగా పొట్టేల ప్రశాంత్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మద్దెల భాను, గుర్రం శ్రీశైలం, ఎండి సలీం, చాకలి సిద్దయ్య, వడ్ల శ్రావణ్, బ్యాగరి మల్లేశం, గరిగే సత్యనారాయణ, బోయ నవీన్, మైపాల్ రెడ్డి, బాల్ రెడ్డి, వడ్డే మల్లేశం, రంగస్వామి, ఎరుకలి రమేష్, బెస్త నరేష్, బాస ఎల్లం, కుమ్మరి రమేష్, ఆవుసుల సాయి, గుర్రం యాదగిరి ఎన్నికయ్యారు. తదితరులు ఉన్నారు.

## ఘనంగా మురళి యాదవ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కొల్చారం:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నర్సాపూర్ నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి ఎర్ర గొల్ల మురళి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో బీజేపీ అధ్యక్షుడు శివప్రసాద్ సమక్షంలో మురళీ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భాజపా కార్యకర్తలు యువకులు కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు. ఒగ్గు మహేష్ యాదవ్, మన్నె సుభాష్, హర్షవర్ధన్ రెడ్డి, కుసంగి శ్రీశైలం, ఉషన్నగారి దిలీప్, సత్యనారాయణ, మన్నె శంకర్, రేవు మల్లేశం, హరిప్రసాద్, కొరాబోయిన శ్రీకాంత్, వడ్ల చందు, మన్నె సతీష్ ,మరియు యువకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పేరుమార్చే ప్రయత్నాలను విరమించుకోవాలి

### టేక్మాల్‌లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాల్లో నేతల డిమాండ్

**ప్రజాపక్షం/టేక్మాల్ :** మండల కేంద్రమైనలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలనే బీజేపీ ప్రభుత్వ కుట్రపూరిత ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గానే కొనసాగించాలని స్పష్టం చేశారు. పథకం పేరులో మార్పు చేస్తే గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల వరకు ఉధృత నిరసనలు చేపడతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ప్రజల ఉపాధి హక్కులను కాలరాస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగుతుందని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నిమ్మరమేష్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, ఉప సర్పంచ్ మేకల కాడి శంకరయ్య, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహర్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సుబేదార్ మాన్ కిషన్ మాజీ సర్పంచ్ ఆకుల పల్లి పాపయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ ఆశలిసాగర, మాజీ ఉపసర్పంచ్ మంగలి శివ మల్లయ్యలతో పాటు సల్ల అనిల్, మొహమ్మద్ సజ్జత్, ఏ.యాదయ్య, గంపల యాదయ్య, సాయి శేషు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని పార్టీకి సంఘీభావం తెలిపారు.

# కాశమ్మ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం

### ముఖ్యతిథిగా మాజీ ఎంపిపి బిబి పాటిల్

**ప్రజాపక్షం /సదాశివపేట :** సదాశివపేట పట్టణంలోని ప్రభు మందిర్ ఆలయం ప్రక్కన వెలసిఉన్న శ్రీకాశమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవము ఆదివారం రోజున స్థానిక 11 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ వోదెల రాజేశ్వర మాణిక్ రావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ సందర్బంగా కాశమ్మ తల్లికి మహిళలందరూ కలిసి కళాశాల ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి తదుపరి అమ్మవారికి అభిషేకము ,రకరకాల పూలతో ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తరువాత భక్తులందరూ కలిసి అమ్మవారికి బోనాల కార్యక్రమాన్ని పురవీదుల గుండా డప్పు చప్పుళ్లతో ,మేళా తాళలలో ఊరేగింపు చేసి కాశమ్మ తల్లికి సమర్పించారు. తదుపరి భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అథులుగా రాష్ట్ర మాజీఎంపి బిబి పాటిల్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. బిజేపి అద్యక్షులు శ్రీనివాస్ సుదాకర్, మోహన్ రెడ్డి, పురాన్ సింగ్ కల్పగూరి విజయ్, బల్లేః లక్ష్మ య్య చిదానందం ఎం. విజయ్ యాదవ్, ప్రవీణ్ ,పవన్‌గౌడ్, విట్టల్, అంజి ,మహిళలు ,ధనమ్మ, భారతమ్మ, రాజేశ్వరి ,ఉష, మంజీర ,అనురాధ, స్వరూప, పవిత్ర ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను కలిసిన గ్రామ ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన ఇశ్రీతాబాద్ ,ఎంకెపల్లి ,గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్‌లు ఆదివారం సంగారెడ్డి సంగారెడ్డి శాసన సభ్యులు చింతాప్రబాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందన ఎమ్మెల్యేస్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంకేపల్లి, గ్రామ ఉపసర్పంచ్ ఖాదర్ భాషా, గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్ , రాములు, మాజీ ఎంపిటీసీ అహ్మద్ ,వార్డు సభ్యులు ,విష్ణు అక్షయ్, ఇష్యుతాబాద్, గ్రామ మాజీ సర్పంఛ్ కోడూరు రాములు షర్వీన్, భాష మిగితా సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్




**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులుగా జగదేవ్‌పూర్ సర్పంచ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గజ్వేల్‌లోని ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నూతన సర్పంచ్‌ల సమావేశంలో పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్‌ను మెజార్టీ సర్పంచ్‌లు మండల ఫోరం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఉపధ్యాక్షులుగా బస్వాపూర్ సర్పంచ్ ఆలేటి కవిత లోలకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చెక్కల పరమేశ్వర్‌ను ఎన్నుకున్నారు. కాగా ఫోరం అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీ్మవం కోసం కృషి చేసి ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఇతర బిఆర్ఎస్ నాయకులకు శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి కోసం ఫౌండేషన్ చేయూత

### రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన స్నేహం కోసం ఫౌండేషన్ సభ్యుడు బండ రాజు తల్లి బండ లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకుని ఫౌండేషన్ తరుపున వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అంకం రాజు, శ్రీను, రామకృష్ణ, ప్రభాకర్, రాజు, సంపత్, పాల్గొన్నారు.



## సదాశివపేటలో మన్‌కీ బాత్ కార్యక్రమం

### కిసాన్ మొర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం / సధాశివపేట :** భారతీయ జనత పార్టీ రాష్ట్ర అద్యక్షులు ఎస్ రామచంద్రరావు పిలుపు మేరకు కిసాన్ మెర్చా సంగారెడ్డి జిల్లా అద్యక్షులు రాజేందర్‌రెడ్డి ఆద్వర్యంలో భారత ప్రదాన నరేంద్ర మోడీ మన్‌కీ బాత్ కార్యక్రమం సదాశివపేట మండలం మద్దికుంట గ్రామంలో నిర్వహించారు. జిల్లా అద్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ,జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ హాజరైనారు .ముఖ్య అతిథిగా పాల్గొన బిబిపాటిల్ మాట్లాడుతూ భారత ప్రదాని నరేంద్ర మోడీ రైతుల కోసం ఉపాది హామీ పథకాన్ని 125 రోజులకు పొడించడం వలన రైతు కూలీలకు ఎక్కువ రోజులు పని కల్పించి వారికి ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించాలన్నారు. అలాగే పనిచేసిన వారం రోజుల్లోనే వారి ఖాతాల్లోకి డబ్బు అందే విధంగా రూపకల్పన చేశారని చెప్పారు. భారత ప్రభుత్వం అన్ని విదాలుగా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని ,భవిష్యతులో రైతులకు ఇంకా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. జిల్లా అద్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ,దేశ్పాండే రాజేశ్వరరావు, కిసాన్ మోర్చా అద్యక్షులు రాజేందర్‌రెడ్డి ,ఉపాద్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ విష్ణువర్ధన్ రెడ్డి ,ప్రతాప్‌రెడ్డి పోచారం , రాములు మండల నాయకులు ,జిల్లా మండల నాయకులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రైతులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## సెకండ్ ఎఎస్ఎం సమస్యలు పరష్కరించే విదంగా అసెంబ్లీలో చర్చి

### మాజీ మంత్రి హరీష్‌రావుకు వినతి

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** సెకండ్ ఏఎస్ఎం సమస్యలు వరిష్కరించే విధంగా అసెంబ్లీలో చర్చించాలని ఏఐటీయుసి ఆద్వర్యంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ఏఐటీయూసి సంగారెడ్డి జిల్లా అద్యక్ష కార్యదర్శుల ఎంఏ రెహమాన్ ,వెంకట్రాం సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్లో సెకండ్‌ఏఎన్ఎం లు గత 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న నేటి వరు వారికి ఉద్యోగులుగా గుర్తించలేదు. 2024ఎంహెచ్ ఎస్ఆర్ ఓ నోటిపికేషన్ ద్వారా ఎంహెచ్‌ఎస్ఆర్‌ఓ కు పరీక్ష రాసిన పోస్టుల సంఖ్య పెంచి పరీక్ష ఫలితాలను వెంటనే విడుదల చేయాలని, ఏడు నెలల ఏరియాస్,ను వెంటనే విడుదల చేయాలని రూ. 10 లక్షల హెల్త్ పది లైప్ ఇన్సూరెన్స్ లో ప్రభుత్వమే వెంటనే చేయించాలని ఇటీవల కాలంలో సెకండ్ పిఎస్ఎం మరణించిన వారి కుటుంబ సభ్యులలో ఓకరికి కాంట్రాక్ట బేసిక్ లో వెనువెంటనే పస్ట్ ఏఎన్ఎం ల ప్రమోషన్స్ ఇవ్వాలి ప్రమోషన్ల ద్వారా ఏర్పాడిన ఖాళీలను ఎంహెచ్ ఆర్ బి నోటిపికేషన్ నెంబర్ 2/2023 లోనే నింపే విధంగా అసెంబ్లిలో చర్చించి ఏఎస్ఎంల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు అసెంబ్లీలో పోరాడాలని ఏఐటియుసి సంఘం హరీష్‌రావు ను కోరింది. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి శ్యామల ,పద్మ శ్రీలత, జామా తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ బిజెపి యువత

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన చింతల కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిజెపి యువత మాజీ మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాబీ కుండువాలు కప్పి ఎమ్మెల్యే హరీష్‌రావు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజక వర్గంలో బిఆర్ఎస్ సంపూర్ణ మెజార్టీ సాధించిందన్నారు. రానున్న మున్సిపల్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో ఇదే విజయాన్ని పునరావృతం చేయాలన్నారు. నియోజక వర్గంలో కాంగ్రెస్. బిజెపిలను క్లీన్ స్వీప్ చేయాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి గులాభి పార్టీయే శ్రీరామ రక్ష అన్నారు. మరో రెండున్నర ఎన్నికల్లో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్టానికి కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని..తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ..తెలంగాణ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు. ఏ ఎన్నికలు వచ్చిన బిఆర్ఎస్‌దే విజయం అని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీల చేరిన నాయకులు పయ్యావుల రాజయ్య, కొమురయ్య, యాదగిరి, బైరి యాదగిరి, చింతల రాజు, జంపల్లి దేవరాజు, జ క్కుల శివ. జిట్టపర్శరాములు, జిట్టరాజు. బాకి మల్లేశం. బంగారం కనకయ్య, జిట్ట కర్నాకర్, బుట్టి ప్రభాకర్. తదితరులు పాల్గొన్నారు.

## సిగాMW పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ సిన్హా అరెస్ట్

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి పరితోష్ ఫంకజ్




**ప్రజాపక్షం /సంగారెడ్డి :** పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి పరిశ్రమలో సంభవించిన అగ్ని ప్రమాద ఘటనపై భానూరు పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెం 184/2025, బిఎన్ఎస్ సెక్షన్లు 105,110, 118 (1),118(2) ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. ఇన్వెస్టిగేషన్ లో భాగంగా నిందితుడైన సిగాచి పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ ,చీప్ ఎగ్జిక్యూటివ్ ఆపీసర్ అమితా రాజ్ సిన్హా ను శనివారం రాత్రి అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండుకు తరలించడం జరిగింది. అరెస్ట్ అనంతరం గౌరవ న్యాయస్థానం నిందితుడిని 14 రోజుల జుడీషయల్ రిమాండుకు ఆదేశించడం జరిగింది. సంబందించి దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/బెజ్జంకి:** కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి వారు మాట్లాడారు.జాతీయ ఉద్యమంలో స్వాతంత్ర్యన్ని సాధించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్రను పోషించిందని అన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి,ఆలయ చైర్మెన్ ప్రభాకర్,సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్,మాజీ రావుల నర్సయ్య,బైర సంతోష్,తిరుపతి, కుమార్, సందీప్ ,సంతోష్, రాజు,పార్టీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండంలో రతన్ టటా జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/బెజ్జంకి:** టాటా సంస్థల అధినేత పద్మవిభూషణ్ రతన్ టాటా జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణం వద్ద ఆదివారం టాటా లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆయన చేసిన సేవ దృక్పథం జాతి నిర్మాణానికి నిజమైన చిహ్నం అని సేవలను గుర్తు చేశారు.

# ఘనంగా కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్ హాజరై మాట్లాడారు.మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, పట్టణ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, రామ లింగేశ్వర స్వామి ఆలయం చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కోశాధికారి కేవి సుబ్బారెడ్డి, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివ, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు సింగం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం, కమలాపూర్ః** హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలో మండల సేవాదళ్ అధ్యక్షులు శనిగరం రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ 141 కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ హాజరై కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, బొల్లం రాజిరెడ్డి, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, పోడేటి బిక్షపతి, కమలాపూర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, చెరుపల్లి రామచంద్రం, జనగాని శివ కృష్ణ, దూడ శ్రీకాంత్, కొండ రమేష్, కొండ తిరుపతి, పెరుమాండ్ల పరుశరాములు, చందుపట్ల నరసింహరెడ్డి, వైనాల సాంబయ్య, వంటకాల రాజిరెడ్డి, గంధసిరి బిక్షపతి, పుల్ల శోభన్, ఆడెపు శ్రీకాంత్, పుల్ల ఐలయ్య, గంధసిరి అనిల్, నిగ్గుల లింగయ్య, వంగోజు రజిత, కిన్నెర కృష్ణమూర్తి, యాకోబు భాష, మొగిలిచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. విద్య, వైద్యం, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన విధానాలు దేశాభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఉన్నత విద్యా సంస్థలు, ఐఐటీలు, ఎయిమ్స్ వంటి ప్రముఖ వైద్య సంస్థల ఏర్పాటు ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖినే సంతాజీ, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, బాబుపేట సర్పంచ్ బత్తిని రవీందర్, దండపల్లి సర్పంచ్ సంపత్, మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ బక్కి, బావుపేట గ్రామ అధ్యక్షులు లింగమూర్తి, మా ర్కెట్ డైరెక్టర్ బాబురావు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల కుమారస్వామి, పాక రమేష్, డాక్టర్ రమేష్ బాబు, రంజిత్ రెడ్డి, సుమన్, బీమ్ రాజ్, నితిన్, ప్రదీప్,యాదగిరి రాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గణపురం:** కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకంగా ఉపాధి హామీ పథకం చట్టం మార్పుపై కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. ఏఐసీసీ, టిపిసిసి, డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం దాదాపు 19 సంవత్సరాలు దిగ్విజయంగా తీసుకువచ్చిన పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం జీ రామ్ జీ చట్టాన్ని తీసుకువచ్చి రైతులను, కూలీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.ఇప్పటికైనా చట్టాన్ని యధావిధాగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ కట్టుకోరి రాధిక శ్రీనివాస్, ఉప సర్పంచ్ కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /జనగామ :** దేశంలో 141 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ అని డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధనవంతి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ ఛైర్మన్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ 141 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకులు జల్లా కేద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా లకావత్ ధనవంతి, అన్వేష్‌రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి బైకని లింగం యాదవ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటం నుండి నేటి వరకు ప్రజలకు అండగా ఉండూ ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. 141 ఏళ్ల సుధీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంలో ప్రతి కార్యకర్తల పాల్గొనడం అనందంగా ఉందన్నారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. పూర్తి పారదర్శకంగా ఈ పథకాలు అమలు కావడం ఆనందయాకమన్నారు. పిసిసి ఇచ్చిన ఆదేశాల మేరకు ఎలాంటి తారతమ్యాలు లే కుండా పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావడం ఆనందదాయకమన్నారు. అందరు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనవాస్‌రెడ్డి, ఆర్‌టిఎ సభ్యులు అభిగౌడ్, టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, బడికె ఇందిర, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, ఉడుత రవి యాదవ్, లొక్కుంట్ల ప్రవీన్‌కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.




# భూపాలపల్లిలో తగ్గిన నేరాలు




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** గత సంవత్సరం కంటే ఈ సంవత్సరంలో 5 శాతం నేరాలు తగ్గాయని భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ వెల్లండించారు. ఆదివారం ఎస్పీ కార్యాలయంలో భూపాలపల్లి జిల్లా 2025 సంవత్సరం పోలీస్ వార్షిక నివేధికను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 2024 సంవత్సరం కంటే 2025లో జిల్లాలో క్రైమ్ రేటు తగ్గిందని తెలిపారు. పోలీస్ ప్రజాభరోసా కార్యక్రమంతో ఎలాంటి బయంలేకుండా ప్రజలు సమస్యలపై పోలీస్ స్టేషన్‌ను ఆశ్రమించడంతో పిర్యాధుల శాతం పెరిగిందని తెలిపారు. 2024 సంత్సరంలో 3293 వివద కేసులు నమోదుకాగా, 2025లో 3134 కేసులు నమోదు కాబడినట్లు వెల్లడించారు. దేశంలో అన్ని చోట్ల సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతున్నాయని, జిల్లాలో గత సంవత్సరం కంటే సైబర్ నేరాల తగ్గాయని, పిటిషన్లుకూడా తగ్గాయని తెలిపారు. అవగాహన కార్యక్రమాలతో ప్రజలు జాగ్రత్త పడుతున్నారని తెలిపారు. నేరాల నిరూపన చేయడంలో పోలీస్ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించడంతో నేరాల నిరూపన శాతం పెరిగిందని, అనేక మంది నిందితులకు శిక్షలు పడ్డాయని అన్నారు. కొన్ని కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయంకుండా ప్లిమినిరీ విచారణ చేసేవీలు ఉన్నా భూపాలపల్లిలో ఇప్పటివరకు ప్లిమినరీని పోలీసులు వినియోగించలేదని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నట్లు తెలిపారు. అక్కడక్కడ డ్రగ్స్ వినియోగంలో గంజాయి వినియోగం కనబడుతుంది తప్ప సింతటిక్ డ్రగ్స్ వినియోగం ఆనవాల్లు దొరకలేదని తెలిపారు. నేరాల నియంత్రణ కోసం సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇటీవల కాళేశ్వరంలో 12రోజల పాటు జరిగిన పుష్కరాల్లో 40లక్షలకు పైగా భక్తులు పాల్గొనగా పోలీస్ సిబ్బంది ఎలాంటి లోపాలు లేకుండా పుష్కరాలను విజయవంతం చేసేందుకు కృషిచేశారని తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నిక్కల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుకకుండా పోలీసు అన్ని చర్యలు తీసుకున్నదని తెలిపారు. జనవరి నుండి జరిగే మేడారం జాతరకు 700 పోలీస్‌లను, 5 సెక్షన్ పోలీసును ఉపయోగించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**ప్రజాపక్షం, తొర్రూరు :** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించి కాంగ్రెస్ జెండాను పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎనలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల అనిత బాపురెడ్డి, గంజి విజయపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, వివిధ గ్రామాల సర్పంచ్‌లు బానోతు శ్రీను, రమేశ్, బిక్షపతి, నాయకులు గుండాల నర్సయ్య, చిత్తలూరి శ్రీనివాస్, మంగళపల్లి రామచంద్రయ్య, గూడెల్లి రామచంద్రయ్య, దొంగరి శంకర్, రాజేశ్‌యాదవ్, జలీల్, మహేశ్వరీ, శ్రీనివాస్, సురేశ్, కుషాల్, శ్రీను, మనోహర్, అనిత, రాణి, ఉపేంద్ర, అరవింద్, భవాని, రవి, రవీందర్, రాజు, మధు, వెంకన్న పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన కాకిరాల హరిప్రసాద్

**ప్రజాపక్షం, తొర్రూరు :** మండలంలోని పోలెపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు పులి సతీశ్‌కుమార్ తల్లి సారమ్మ గుండె సమస్యతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ పరామర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో గుండె ఆపరేషన్ చేయించుకొని చికిత్స పొందుతున్న పులి సతీశ్ తల్లి సారమ్మను ఆరోగ్య పరిస్థితిని కాకిరాల హరిప్రసాద్ అడిగి తెలుసుకొని ధైర్యాన్ని కల్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.

## జనగామలో బిఆర్ఎస్‌ను ఢీకొనే సత్త కాంగ్రెస్‌కు లేదు

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం / జనగామ :** జనగామ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను ఢీకొనే దమ్ము కాంగ్రెస్‌కు లేదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం జనగామలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ల సమావేశం జరిగింది. వారిని శాలువాతో సత్కరించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విలేకర్లలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గంలోని మెజార్టీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుందన్నారు. ఈ ఎన్నికల్లో అన్ని మండలాల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బిఆర్ఎస్ నుండే ఎన్నిక కావడం జరిగిందని ఆశీర్వదించి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బిఆర్ఎస్‌కు చెందిన వారు ఎన్నికైనా కాంగ్రెస్ వారు మాత్రమే ఈ ఫోరం మాదే అంటు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ, నాయకత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా రివ్యూ చేస్తూ రాష్ట్రంలో ఆరు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ఎక్కువ స్థానాల్లో గెలుపొందింది, అందులో జనగామ ఉందని చెప్పారన్నారు. నియోజకవర్గంలో 73 పంచాయతీలను బిఆర్ఎస్ గెలుచుకుందని, బిఆర్ఎస్ బలపరిచిన వారే గెలిచారన్నారు. జగనామ ఇంఛారీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, సొంత గ్రామంలో కూడా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్‌గా గెలుపొందాడన్నారు. రాబోయే జడ్‌పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామన్నారు. ఇందుకు కష్టపడిన నాయకులు, ఆశీర్వదించిన ప్రజలు, కష్టపడి గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గద్దల నర్సింగరావు, బాల్నె సిద్దిలింగం, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, పోకల జమున, పెద్ది రాజిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా గెలుపొందిన సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించారు.

## ఘనంగా కాంగ్రెస్ 141వ ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/సంగెం :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని వివరించారు. పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని దేశ సేవలో పార్టీ అంకితభావాన్ని చాటారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కోలుకొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి, వార్డు మెంబర్లు గెలిచిన సందర్భంగా హైధరాబాద్‌లోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ పంచాయితి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల మందు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం, తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా ఉండేందుకు ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల మందును సద్వినియోగం చేసుకోవాలని మడిపెల్లి సర్పంచ్ నలుగూరి రామలింగం కోరారు. మండలంలోని మడిపెల్లి గ్రామంలో ఆదివారం గొర్రెలు, మేకలకు నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ నట్టల మందు వినియోగంతో పశువుల్లో ఉండే పురుగులు నివారించబడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు బాల్నె అశోక్, చిర్రబోయిన యాకన్న, పశు సంవర్ధక శాఖ ఎల్ఎస్ఏ విజయభాస్కర్, రాంప్రసాద్, వీఏ ఎల్లయ్య, గ్రామ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని జవహర్ నవోదయా విద్యాలయంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ విద్యాలయం స్థాపించి 33 సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో 33 బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరై ఒక్కో సంవత్సరంకు ఒక్కో పూర్వ విద్యార్థులు బ్యాచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా ఆదివారం 7వ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డితో పాటు ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ సీతారాంబాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుండే కాకుండా దేశ విదేశాలలో ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఏఐఎస్, ఐపీఎస్, డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లుగా స్థిరపడిన వారు తమ కుటుంబీకులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు.2026 నుండి 28 వరకు గల నూతన పూర్వ విద్యార్థుల బ్యాచ్ సంఘం అధ్యక్షుడిగా రూప్‌కుమార్‌రెడ్డిని, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. గత పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన సందర్భంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి జ్ఞాపకార్థం 2 ని.ల పాటు మౌనం పాటించారు. పలు రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

## పిట్లం సర్పంచుకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/పిట్లం:**పిట్లం గ్రామపంచాయతీ సర్పంచు కుమ్మరి చంద్రశేఖర్, ఉపసర్పంచు అవేజ్‌బేగ్‌లు ఆదివారం ఘన సన్మానం పొందారు. మండలకేంద్రంలో ఆర్యసమాజ్ కమిటీ తరపుణ కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ వారిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి తమ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్ర్యకమంలో ఆర్యసమాజ్ కమిటీ సభ్యులు రామస్వామి, రాంరెడ్డి, చిట్యాల శ్రీనివాస్, శ్రీనివాస్, సనపుల మధు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా కొండగట్టు పుణ్యక్షేత్రం లో భక్తుల సౌకర్యార్థం టిటిడి ద్వారా వసతి గృహ నిర్మాణానికి చొరవ చూపిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి ఆదివారం సాయంత్రం జనసేన నాయకులు క్షీరాభిషేకం జరిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఒడ్డెటి కరుణాకర్,సంగనబట్ల వినయ్‌లు మాట్లాడుతూ..తెలంగాణ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రాభివృద్ధికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రూ.35 కోట్ల 19 లక్షల టిటిడి నిధులతో 96 వసతి గదులు నిర్మాణానికి పూనుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ధర్మపురి నియోజకవర్గం జనసేన ఆపార్టీ పక్షాన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెల్పుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరేష్,మనిత రెడ్డి,గట్టు రవి,కుమ్మరి చంద్రశేఖర్, శ్రీనివాస్,రవీందర్, చాడ రాము,వినోద్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రన్ని ఇచ్చింది కాంగ్రెస్‌సే



**ప్రజాపక్షం/మంగపేట:** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్ సూచనల మేరకు ఆదివారం మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బిఆర్ అంబెద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడుతూ, బ్రిటిష్ పాలనా లో భారత దేంశ ను విముక్తి కల్పించిన సందర్భంలో స్వాతంత్రన్ని తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అదేవిధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రన్ని ఇచ్చిన ఘనత కుడా కాంగ్రెస్ పార్టీ కే చెందుతుంది అని 140 సంవత్సరాలు చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేపట్టి బడుగు బలహీన వర్గాలకు బహుజన వర్గాలకు అండగా నిలిచి 1885 సంవత్సంర లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావించి స్వాతంత్రంను తెచ్చి 2014 లో సంవత్సంర తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరగడం లో ప్రత్యేక స్థానం కాంగ్రెస్ పార్టీ ది అదే విధంగా 1947 సంవత్సరం తర్వాత ఎక్కువ కాలం పరిపాలన చేసింది కుడా కాంగ్రెస్ పార్టీ నే ప్రస్తుతం పార్లమెంటరీ ఛైర్ పర్సన్ గా సోనియా గాంధీ లోక్ సభ నాయకులు గా మాజీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఉండగా ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా మల్లికార్జున కార్గే ఉన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు వైకుంఠం అయ్యోరి యాణయ్య, కర్రీ నాగేంద్రబాబు, పెద్ది నర్సింహారావు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల తో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస్ టాకీస్ సెంటర్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు బీజేపీ ప్రభుత్వం వికసిత్ భారత్ జి. రామ్. జి పేరుతో కొత్త పథకాన్ని తీసుకోరావాలని కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు ఘనపురపు అంజయ్య, తిప్పర్తి శ్రీధర్, రాజు యాదవ్,పోతురాజు, ఎండి నజీర్, రవినాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి అల్లోల



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తనలోని మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు.ఆదివారం ఉదయం నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తక్షణమే స్పందించి,ప్రయాణికుల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు.నిర్మల్ నుంచి బైంసాకు ప్రయానిస్తున్న సమయంలో మంచిర్యాల్ చౌరస్తా శివాజీ చౌక్ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొన్నాయి. ప్రమాద తీవ్రతకు ఒక ఆటో రోడ్డుపై బోల్తా పడింది.ఈ ఘటన సమయంలో అక్కడే వెళ్తున్న అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఎలాంటి ఆలస్యం చేయకుండా తన వాహనాన్ని ఆపి,కారు దిగి వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు.బోల్తా పడిన ఆటోలో చిక్కుకున్న ప్రయాణికులను స్వయంగా చొరవ తీసుకుని చాకచక్యంగా బయటకు తీశారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాను నాయకులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించి, పార్టీ బలోపేతానికి ప్రతిజ్ఞ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర మరువలేనిదని పలువురు నాయకులు కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే వరకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, అది దేశ ప్రజల ఆశయాలకు ప్రతీక అని, ప్రస్తుతం రాష్ట్రంలో సాగుతున్న ప్రజా పాలనను చూసి ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11న మున్నూరుకాపు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు ఘనసన్మానం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో జనవరి 11న ఆదివారం ఉదయం 12 గంటలకు నగరంలోని ప్రగతినగర మున్నూరుకాపు కళ్యాణ మండపంలో నూతనంగా గెలిచిన మున్నూరుకాపు కులానికి చెందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు ఘనసన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో మున్నూరుకాపు కులానికి చెందిన వారు అత్యధిక సంఖ్యలో గెలుపొంది రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారన్నారు. జిల్లాలో మున్నూరుకాపుల ఐక్యతే లక్ష్యంగా వారి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తూ ముందుకు సాగుతానని చెప్పారు. సమావేశంలో రమేష్, బాలవర్ధి, సాయిలు, చిన్నరాజేశ్వర్, రాఘవేందర్, బలరాం, శరత్, లింగం, నాగన్న, గంగాధర్ పాల్గొన్నారు.

## పేరు మార్పుపై నిరసన

**ప్రజాపక్షం/పాలకుర్తి :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని పాలకుర్తి, పుట్నూర్, జయ్యారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ప్రదర్శన కార్యక్రమాలు జరిగాయి. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. గాంధీ పేరును తొలగించడం ద్వారా పేదల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాలకుర్తి, పుట్నూర్, జయ్యారంలతోపాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నాయకులు నిర్వహించారు. పుట్నూర్ సర్పంచి తోట ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు అశోక్ గౌడ్, నూకల గట్టయ్య, సాధవేణి చంద్రమౌళి, చిప్ప రవి, చిలగాని రాజేశం, మాదాసు రమేష్, బూడిద మురళి, దుర్గం మురళి, కొమ్ము శ్రావణ్‌కుమార్ యాదవ్, మల్లేష్, సాగర్‌లు పాల్గొన్నారు.

## బాధితుల పక్షాన నిలబడటమే మాధవరావు జీవన శైలి

### నల్సార్ యూనివర్సిటీ, వైస్ ఛాన్సలర్ కృష్ణదేవరావు

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :**సమాజంలో ప్రజలు ఎక్కడ అణచివేతకు గురవుతారో ఆ బాధితుల పక్షాన నిలబడి పోరాడటమే గొర్రెపాటి మాధవరావు దినచర్యగా, జీవన శైలి మారిపోయిందని నల్సార్ యూనివర్సిటీ, వైస్ ఛాన్సలర్ కృష్ణదేవరావు అన్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మగుట్టలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొని స్మారకోపన్యాసం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షులుగా మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటి సభ్యులు ఎస్. జీవన్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో 1972 73 కాలం నుండి పౌరహక్కుల సంఘాలు, మానవ హక్కుల సంఘాలు ప్రభుత్వ సంస్థలు చట్టాల ఉల్లంఘనపై పోరాటాలు చేయడం వల్ల కొన్ని హక్కులు రక్షించబడ్డాయని, వేలాది మంది బాధితులకు న్యాయం జరిగిందన్నారు. అందులో ప్రధానమైనది మరణ శిక్షలు నిలిచి పోవడం, కన్నాభిరామ్, బాలగోపాల్‌లా మాధవరావు చరిత్రలో నిలిచిపోయారని అంతటి అసాధారణ వ్యక్తిత్వం ఉన్న గొర్రెపాటి మాధవరావు అని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాల్లో చాలా మార్పులు వస్తున్నాయని న్యాయవాదులు యువత చట్టాలను నిరంతరం అధ్యయనం చేయటం, తెలుసుకోవటం చేయాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని ప్రవేశికలో పొందుపర్చిన 85 పదాలు చాలా విలువైనవని, అవి చదవాలి వాటిని అమలు చేయించడానికి యువత చైతన్యవంతులు కావాలన్నారు. భారత రాజ్యాంగాన్ని సహజ సిద్ధంగా అమలుచేస్తే, చట్టాలను సక్రమంగా అమలు చేస్తే ఏ లాకప్ డెత్ జరగదని అన్నారు. మాధవరావు లాంటి గొప్పమనిషి న్యాయవాద వృత్తిని ఉపాధి వృత్తిలా భావించక సమాజంలో ఉన్నటువంటి వ్యత్యాసాలు, అసమానతలు పోవాలని, హక్కుల న్యాయవాదిగా ఉంటూ ప్రజలు, అటు కోర్టులో ఇటు బయట సమాజంలో ఎనలేని పాత్ర పోషించారని అన్నారు. అలాంటి వ్యక్తి గొప్పతనాన్ని, స్ఫూర్తిని నేటితరం గుర్తు చేసుకుంటూనే, గళం ఎత్తంది ఏ మార్పు సమాజంలో సాధ్యం కాదు. కావున నేటి యువత గళమెత్తాలని అన్నారు. ప్రస్తుత బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు కేవలం కొద్ది మంది కార్పొరేట్ వ్యక్తుల కోసమే అవి పని చేస్తున్నాయని విమర్శించారు. వారికి అనుకూలంగానే చట్టాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలను బిచ్చగాళ్లుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే మాధవన్నకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ఎం. రాజేందర్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆకుల పాపయ్య, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిళ్ల సాయిరెడ్డి, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం గంగులు, గొంట్యాల రమేష్, హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు భుజంగరావు, తిరుపతయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు పిట్ల సరిత, కోశాధికారి ఆకుల సత్యనారాయణ, రామాగౌడ్, ప్రజా సంఘాల నాయకులు, వివిధ వామ పక్ష పార్టీల నాయకులు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.